

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 65 | బుధవారం 17, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# అతి త్వరలోనే అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం




- ప్రజా వేదికలో బాబు ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులు
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు













రాజంపేట (ప్రజా సీమ)జవాద్ తుఫాన్ సమయంలో మానవ తప్పిదం కారణంగా గేట్లు ఎత్తకపోవడంతో తెగిపోయిన అన్నమయ్య డ్యామ్ అతి త్వరలోనే పునర్నిర్మాణానికి నోచుకోనుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం నాడు అన్నమయ్య ప్రాజెక్ట ప్రాంతాన్ని నీటిపారుదల శాఖ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి అన్నమయ్య ప్రాజెక్టును చమర్తి జగన్ మోహన్ రాజు సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వైకాపా నేతల స్వార్థానికి తెగిపోయిన అన్నమయ్య డ్యామ్ వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆస్తి నష్టం వాటిల్లి,పూర్తి నిరాశ్రయుల య్యారని,బాధితులను ఆదుకోవ డంలో నాటి వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పునరావాసంలో నేటికీ పూర్తికాని అనేక గృహాలు దర్శనమిస్తున్నాయని,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారిని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారని తెలియజేశారు. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం చేస్తామని ప్రజావేదికలో ముఖ్యమంత్రి

2 లో

# ఆకేపాటి రాజీనామా చెయ్

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : భూకబ్జాలు,దోపిడీలు దౌర్జన్యాలతో రాజంపేట నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి ఏకంగా ఎన్నికల అఫిడవిట్లో తమ కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న ఆస్తుల వివరాలు దాచడం పట్ల టిడిపి రాజంపేట ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు రాజంపేట టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకేపాడు ప్రాంతంలో వేల ఎకరాల భూములను దోచుకుని,అక్రమాలకు భూకబ్జాలకు ఆకేపాటి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని,ఇప్పుడు ఏకంగా తన కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూ వివరాలను నామినేషన్ లో దాచిపెట్టి కావాలనే ప్రజలను,ఎన్నికల సంఘాన్ని మోసం చేశారని చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజంపేట మండలం ఆకేపాడు రెవిన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 1277/2 లో నాలుగు ఎకరాల భూమి ఎమ్మెల్యే సతీమణి పేరుతో ఉందని,అలాగే ఆకేపాడు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 56/9 లో 2.35 ఎకరాల ప్రభుత్వ భూమినీ,మందపల్లి రెవెన్యూ గ్రామం 814/3 లో నాలుగు ఎకరాలు కూడా తమ పేరుతో ఆన్లైన్ చేసుకున్నారని,అయితే గతంలోనే ప్రభుత్వం అక్రమంగా తమ పేరు మీద ఎక్కించుకున్న వాటిని అధికారులు గుర్తించి తగు చర్యలు చేపట్టారని జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. 127 7-1 నుండి 1277-8 వరకు,1285-1 నుండి 1285-5 వరకు తమకు సంబంధం లేకపోయినా కబ్జా చేసి మరి రాతి స్తంభాలను నాటి కంచవేశారని,అమాయకులను,దళితులను అడ్డం పెట్టుకొని వారి పేరుతో భారీగా భూకబ్జాలు చేసి పెద్ద పెద్ద ఎస్టేట్లను ఏర్పాటు చేసుకుని కబ్జా సామ్రాజ్యానికి అధిపతిగా తయారై రాజంపేటను సర్వ నాశనం చేశారని,ఇప్పుడు ఆస్తుల వివరాలను దాచిపెట్టి ఎన్నికలలో పోటీ చేసినందుకు,తన తప్పు ఒప్పుకుని వెంటనే తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని,ఎలాగో అసెంబ్లీకి వెళ్లకుండానే కాలం వెళ్లదీస్తున్న ఆకేపాటికి పదవి ఉన్నా లేకున్నా ఒకటేనని,స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే సరే లేదంటే చట్ట ప్రకారం తామే పోరాడి అనర్హత వేటు వేయిస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మార్కెట్ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సీనియర్ నాయకులు దాసరి కళాధర్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,సాతపల్లె జడ శివకుమార్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,చినేపల్లి హరీష్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

- ఆస్తులను దాచిపెట్టి మోసం చెయ్యడమే మీ రాజకీయమా?
- ఆస్తులను దాచిపెట్టడం వెనుక మర్మమేంటి?
- ప్రభుత్వ భూములను దోచుకోవడం, ఆస్తులను దాచుకోవడం ఆకేపాటికే చెల్లు,,
- కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూములపై గోప్యత ఎందుకు?
- వేల ఎకరాల భూములను కొల్లగొట్టారు,,,
- అధికారుల నోటీసులపై విచారణకు హాజరు కాకుండా కోర్టుకు ఎందుకెళ్లారు?
- రాజంపేట అభివృద్ధి మరచి ప్రజల, ప్రభుత్వ ఆస్తుల దోపిడీకే వైసీపీ నాయకులు పెద్దపీట వేశారు,,,
- ఎలాగో అసెంబ్లీకి వెళ్ళవ్,నువ్వు రాజీనామా చేస్తావా,,చట్ట ప్రకారం చెయ్యించమంటావా?
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# కోతుల బెడద నుంచి విద్యార్థులను కాపాడాలి

## -ఉడుమువారిపల్లె ప్రాథమిక పాఠశాల వద్ద సమస్యపై చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ డిమాండ్



పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని ఉడుమువారిపల్లె ప్రాథమిక పాఠశాల పరిసరాల్లో కొండ కోతుల సంచారం అధికమవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ గుంపులుగా వస్తున్న కోతులు పాఠశాల ఆవరణలో సంచరిస్తూ విద్యార్థులను భయపెడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కోతులు పెద్దలపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, విద్యార్థులపై కూడా దాడి చేసి గాయపరిచే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ పిల్లలను పాఠశాలకు పంపేందుకు కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొందని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) పుల్లంపేట మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ తెలిపారు.ఈ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), మండల తహసీల్దార్ అధికారులు విద్యార్థుల భద్రత దృష్ట్యా సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి కోతుల బెడదను నివారించే చర్యలు చేపట్టి, పాఠశాల విద్యార్థులను రక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పుల్లంపేట పీహెచ్సీ నందు పల్స్ పోలియో వ్యాక్సినేటర్లకు అవగాహన కార్యక్రమం




పుల్లంపేట ప్రజా సీమ న్యూస్: పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వ్యాక్సినేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శేఖర్, డాక్టర్ అశ్విని చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ జూన్ 28న బూత్ డేగా, జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే ద్వారా ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో మొత్తం 3,580 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారని, ఇందుకోసం 50 పోలియో బూత్‌లు, ఐదు రూట్ బృందాలు, ఒక మొబైల్ యూనిట్, ఒక ట్రాన్సిట్ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాల్లోని పిల్లలను గుర్తించి ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించాలని సూచించారు.అదేవిధంగా స్టాప్ డయేరియా క్యాంపెయిన్, మలేరియా మాసోత్సవాల సందర్భంగా జాతీయ వాహక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎన్‌వీబీడీసీపీ)పై కూడా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు,ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య సహాయకులు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం

## - ఘనంగా సన్మానించిన కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం పట్టణంలోని బుగ్గకాలువ నందు గల ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరై శ్రీనివాసులు నాయుడుని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ గతంలో దేశ రక్షణలో,ప్రస్తుతం సమాజ సేవలో శ్రీనివాసులు నాయుడు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.మాజీ సైనికుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా మాజీ సైనికులకు అండగా నిలిచారని,వారి పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. అదేవిధంగా మదనపల్లిలో హిందూ స్మశాన వాటిక పరిరక్షణకు ఆయన తనదైన కృషి చేశారన్నారు.అందరినీ ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం కలిగిన శ్రీనివాసులు నాయుడు మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు.రక్షణ దళాలలో పనిచేసిన మాజీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అంకితభావంతో పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కంచర్ల చింటూ,మాజీ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం

చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు.సాంకేతిక నిపుణుల సలహా కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన నిర్మాణం చేపట్టేందుకు ఐఐటి చెన్నై మరియు సిడబ్ల్యుసి తదితరులతో కలిసి ఏడాది పాటు అధ్యయనం చేసి డిజైన్ రూపకల్పన జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న ఐదు గేట్లతో పాటు మరో మూడు నుండి నాలుగు అదనపు గేట్లు ఏర్పాటుతో వీలైనన్ని ఎక్కువ చెరువులకు అనుసంధానించి త్వరలోనే డ్యాం పునర్నిర్మాణం గావించి రైతాంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నీటిపారుదల శాఖ అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు,మలిశెట్టి సుబ్బరాయుడు, నాగరాజా,పరశురాం నాయుడు, రామ్మోహన్,పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

## - ఏఎస్‌వో సారధి సూచనలు







ఓబులవారిపల్లి (ప్రజా సీమ):తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఏఎస్‌వో సారధి ఓబులవారిపల్లి మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ ఓబులవారిపల్లి మరియు కేజీబీవీ ఓబులవారిపల్లి పాఠశాలలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందితో మాట్లాడారు.ఎంపీపీ ఎస్ ఓబులవారిపల్లి పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాల నిర్వహణను పరిశీలించిన అనంతరం విద్యార్థులకు కలర్ పెన్సిళ్లను అందజేసి వారిని ప్రోత్సహించారు. అనంతరం కేజీబీవీ ఓబులవారిపల్లి పాఠశాలను సందర్శించి అక్కడి విద్యా బోధన, వసతి మరియు భోజన సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్‌వో సారధి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే కేజీబీవీ విద్యార్థినులకు పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రెడ్డయ్య , డీసీఈబీ తిరుపతి జిల్లా చైర్మన్ వంశి పాల్గొని పాఠశాలల పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై పలు సూచనలు చేశారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించండి

## - జూలై 14 వరకు ప్రతి ఓటరు వెరిఫికేషన్ - ప్రజలు ఖచ్చితంగా ఓటర్ వెరిఫికేషన్ చేసుకోవాలి- తహశీల్దార్ భాగ్యలత




గాలివీడు(ప్రజా సీమ)భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రక్షాళన మరియు నవీకరణ కోసం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గాలివీడు మండల తహశీల్దార్ భాగ్యలత తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, మ్యాపింగ్ పూర్తి చేయడం, తప్పులను సరిచేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నేటి నుండి జూలై 14 వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరుగుతుందని మంగళవారం బి ఎల్ ఓ ,బి ఎల్ ఏ లతో జరిగిన వేరు వేరు సమావేశంలో తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) జూన్, జూలై నెలల్లో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తూ, ఓటర్ల వివరాలను సేకరిస్తారని అన్నారు.కుటుంబంలోని సభ్యులందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి మ్యాపింగ్ చేయడం జరుగుతోందన్నారు.18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు నమోదుతో పాటు ఓటరు కార్డులో పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలు మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు.44 మంది బిఎల్ఓ లు 40758 మంది ఓటర్లు మండల వ్యాప్తంగా 44 మంది బిఎల్ఓ లతో 40758 మంది ఓటర్లను ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా పరిశీలించనున్నట్లు తహశీల్దార్ భాగ్యలత తెలిపారు.ఇందులో 20129 మంది పురుషులు,20628 మంది మహిళా ఓటర్లు,ఒకరు ట్రాన్స్ జెండర్ ఓటర్ ఉన్నట్లు తెలిపారు.బిఎల్ఓ లు ప్రతి ఓటరు ఇంటి దగ్గరికి వచ్చి ఓట్లను పరిశీలించాలని ,ప్రతి ఓటరు కి ఎన్యూమరేట్ ఫారం అందజేసయాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారం లో ఓటర్ తమ పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు.ఓటరు మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా, 2002 ఓటరు జాబితాలోని ఓటర్లను, ప్రస్తుత ఓటరు జాబితాలోని ఓటర్లతో మ్యాపింగ్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తహశీల్దార్ భాగ్యలత తెలిపారు.2002 ఓటరు జాబితాలో పేరు ఉండి ప్రస్తుతం కూడా ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు సెల్ఫ్ మ్యాపింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు.2002 సంవత్సరం తర్వాత 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఓటరుగా నమోదు అయిన వారు, లేదా వివాహం, వలస, ఇతర కారణాల వల్ల వేరే ప్రాంతంలో ఓటరుగా నమోదు అయిన వారు తమ తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు లేదా ఇతర కుటుంబ సభ్యుల 2002 ఓటరు వివరాల ఆధారంగా యాడ్ ప్రొజెన్సీ మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు.2002 ఓటరు జాబితాలో కుటుంబ సభ్యులేవ్వరు నమోదు కాకపోయి, ప్రస్తుతం మాత్రమే ఓటరు హక్కు కలిగి ఉన్న వారు సెల్ఫ్ ప్రొజెన్సీ మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు తమకు సంబంధించిన మ్యాపింగ్ వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ కు అందించి, మ్యాపింగ్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని కోరారు.

# మిట్స్ వర్సిటీలో బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ కోర్సు

## - బయాలజీ విద్యార్థులకు సువర్ణావకాశం - రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ పూర్తి చేసిన బయాలజీ అయిన (బై.పీ.సి/ఎం బై.పీ.సి/పిసిఎంబి మరియు ఎం.పీ.సి) విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ కోర్సులో ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జీవశాస్త్రం,కంప్యూటర్ సైన్స్ మరియు డేటా అనలిటిక్స్ రంగాల సమ్మేళనంగా అభివృద్ధి చెందుతున్న బయోఇన్ఫర్మాటిక్స్ కోర్సుకు దేశ విదేశాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కోర్సు ద్వారా విద్యార్థులు జీనోమిక్స్,బయోటెక్నాలజీ,ఆరోగ్య సంరక్షణ,ఔషధ పరిశోధనలు,కృత్రిమ మేధస్సు ఆధారిత జీవశాస్త్ర అనువర్తనాలు వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను సంపాదించవచ్చన్నారు.అదేవిధంగా బీసీఏ (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్) మరియు బీబీఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) కోర్సులలో కూడా ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ ప్రవేశాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని లేదా 7330803555,7330852555 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# హోంమంత్రి అనితపై మాజీ మంత్రి వ్యాఖ్యలు అభ్యంతరకరం

## - గుడివాడ అమరనాథ్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి

## - తెలుగుదేశం నేత నాగూర్ వలి డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అలుపెరుగని కృషిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నాయకుడు,మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ వ్యాఖ్యలు అభ్యంతరకరమని తెలుగు దేశం యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీను) ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయురాలిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన అనిత నేడు రాష్ట్ర హోంమంత్రిగా ఎదిగారంటే ఆమె పట్టుదలను గుర్తించాలన్నారు. రాష్ట్ర హోంమంత్రి అనిత వస్త్ర అలంకరణ,ఆమె మేకప్ గురించి మాట్లాడడం మహిళలను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు.టిడిపి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా,పోలిట్ బ్యూరో సభ్యురాలిగా సమర్థవంతంగా పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారన్నారు.2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ఆమెకు హోంమంత్రి బాధ్యతలు అప్పగించడం అనిత పనితీరుకి నిదర్శనన్నారు.రాష్ట్ర హోం మంత్రిగా చక్కని పనితీరును కనబరుస్తూ రాష్ట్రంలో నేరాల నియంత్రణపై దృష్టి సారించారన్నారు. గంజాయి, డ్రగ్స్,మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతూ శభాష్ అనిపించుకుంటున్నారన్నారు.ఇటువంటి మహిళా నేతపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.వైసీపీ నేతలు చందమామలో మచ్చలను వెతుకుతున్నారని,ప్రజలు అందులో వెలుతురును చూస్తున్నారని వెల్లడించారు.2029లో తాము అధికారంలోకి వస్తే అని వైసిపి నేతలు ప్రగల్బాలు పలుకుతున్నారని,2029లో కాదుకదా 2039,2049లో సైతం వారికి అధికారం భ్రమే అని ఎద్దేవా చేశారు.వైసిపి నేతలు ఇప్పటికైనా తమ తీరును మార్చుకోవాలని,మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# పండుగ వాతావరణంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ

## - ప్రజారంజక పాలనపై సర్వత్రా ప్రశంసలు

## - తరలివచ్చిన కూటమి పార్టీల నేతలు,కార్యకర్తలు

## - హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,పరిశీలకులు నెట్టెం వెంకటేష్





మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తిచేసున్న శుభసందర్భంలో మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి విజయోత్సవ సభ పట్టణంలోని శ్రీకృష్ణ కళ్యాణ మండలంలో పండుగ వాతావరణంలో జరిగింది.తెలుగుదేశం పార్టీ వివిధ హోదాలలో ఉన్న నేతలు హాజరు కాగా మహానాడు పరిశీలకులు నెట్టెం వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా రామసముద్రం,నిమ్మనపల్లి,మదనపల్లి మండలం పట్టణానికి చెందిన తెలుగుదేశం కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏపీకి భారతదేశంలో గుర్తింపు వచ్చిందని తెలిపారు.గత ఐదేళ్ల అరాచక పాలన అంతం చేసి అధికారంలోకి వచ్చిన ప్రజాపాలన కొనసాగిస్తూ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలతోపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని,మదనపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.కూటమి పార్టీల నేతల సహకారంతో ఈనెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు మదనపల్లి పర్యటనను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.మదనపల్లె ను జిల్లా కేంద్రాన్ని ప్రకటించి మదనపల్లి ప్రజల 140 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చారని ఆనందం వ్యక్తం చేశారు.కొట్లాది రూపాయలు హెచ్చించి మదనపల్లిలో రోడ్లు మెరుగుపరచడం జరిగిందని,మదనపల్లి దాహార్తిని తీర్చేందుకు త్వరలో సమ్మర్ స్టోరీస్ ట్యాంక్ పనులు పూర్తిచేసి ప్రతి ఇంటికి నీరు అందించేందుకు పనులు ప్రారంభించామని తెలిపారు.20న ముఖ్యమంత్రి చంద్రబాబు మదనపల్లిలో పర్యటించనున్నారని ప్రజలు రైతులు మహిళలు విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,రాటకొండ గుర్రప్ప నాయుడు,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,జనసేన రామాంజనేయులు,ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం,దారం అనిత,టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ ఏఎంసి వైస్ చైర్మన్ ఆంజనేయులు,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,నాగూర్ వలి,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోతపోలు సుధాకర్,బాలు స్వామి,టౌన్ ప్రెసిడెంట్ అరుణ్ తేజ్,మదనపల్లి అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,నిమ్మనపల్లి అధ్యక్షులు రాజన్న,జిల్లా ఉపాధ్యక్షురాలు తలారి రాధ,రాటకొండ భారతి,నాలుగో వార్డ్ జాఫరున్నిసా,పులి మహాలక్ష్మి,బైగారి భారతి నాయుడు,చంద్రశేఖర్ నాయుడు,డాన్స్ రెడ్డి,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,మంగళ ప్రభాకర్,ఐటిడిపి నాయకులు సిబియన్ రెడ్డి శేఖర్,కాశి శ్రీరామ్ ప్రకాష్,పసుపులేటి శ్రీనివాసులు,ఎస్ఎం రఫీ,ఎస్ఏ మస్తాన్, విజయమ్మ,మల్లికార్జున నాయుడు,బోనాసి జాన్ బాబు,క్లస్టర్ ఇన్చార్జ్ రాజ్ కుమార్,కత్తి లక్ష్మన్న,నవీన్ చౌదరి,శివాలయం చైర్మన్ వెంకటరమణ,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కడపలో సంచలన కారు డ్రైవర్ హత్య కేసు ఛేదన

## -డ్రైవర్ వంశీ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు ఆయుధాలు, కారు స్వాధీనం.

## -వివరాలు వెల్లడించిన కడప రిమ్స్ సీఐ రాజగోపాల్



కడప, జూన్ 16 (ప్రజా సీమ): వైఎస్ఆర్ కడప జిల్లా రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల సంచలనం సృష్టించిన కార్ డ్రైవర్ వంశీ హత్య కేసును కడప రిమ్స్ పోలీసులు పోలీసులు ఛేదిం చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన ఆయుధాలు మరియు కారును స్వాధీనం చేసుకున్నట్లు రిమ్స్ సీఐ రాజగోపాల్ వెల్లడించారు.రిమ్స్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీన రామసుబ్బారెడ్డి, మధురవాణి దంపతుల వద్ద కార్ డ్రైవర్గా పనిచేస్తున్న వంశీని పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు. వంశీ యజమాని రామసుబ్బారెడ్డి, బుద్దాయపల్లి గ్రామానికి చెందిన దేవకుమార్, మోడీమేదిపల్లికి చెందిన నాగార్జున, శ్రీనివాసులు కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారం అతడిని సింగపూర్ టౌన్షిప్లోని ఓ ఇంటికి తీసుకెళ్లారని చెప్పారు.అక్కడ వంశీపై కత్తులతో దాడి చేసి హత్య చేసిన అనంతరం, శవాన్ని ఒంటిమిట్ట మండలం సాలాబాదు రోడ్డులోని సోమశిల జలాశయం సమీపంలోని కొండ ప్రాంతంలో పడవేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.ఈ కేసులో నిందితులైన దేవకుమార్, నాగార్జున, శ్రీనివాసులను సోమవారం అరెస్టు చేసిన పోలీసులు, వారి వద్ద నుంచి రెండు కత్తులు, మూడు సెల్ఫోన్లు, రెండు ఇనుప రాడ్లు, హత్యకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ కేసులో మరిన్ని అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.





బాపట్ల, (ప్రజా సీమ)జూన్ 16 : బాపట్ల జిల్లా కేంద్రం పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణం పరిధిలో పాత బస్టాండ్ కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్,ఆర్డీఓ లతో కలసి కలెక్టర్ పరిశీలించారు. పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ పెట్రోల్ బంకు భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇక్కడ అందుబాటులో ఉంచాలన్నారు. బుధవారం నాటికల్లా పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట పురపాలక సంఘం కమిషనర్ హసిని,ఆర్డీఓ హరి కుమార్, తహసిల్దార్ షేక్ షాలీమా, మున్సిపల్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతుల భూములపై ఎమ్మార్వో క్షేత్రస్థాయి పరిశీలన

## -అన్యాయం జరగకుండా చర్యలు.



కలకడ(ప్రజా సీమ)అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని గుడిబండ, దేవులపల్లి గ్రామాలకు చెందిన భూముల వివాదాలపై కలకడ ఎమ్మార్వో మహేశ్వరి బాయి మంగళవారం స్వయంగా స్పందించారు. తమ సిబ్బందితో కలిసి వివాదాస్పద భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు, రైతుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించిన ఎమ్మార్వో, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసర మైన రికార్డులను పరిశీలించి, సంబంధిత అంశాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని సిబ్బందికి ఆదేశించినట్లు సమాచారం. భూముల విషయంలో నెలకొన్న సందేహాలు, అభ్యంతరాలపై అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఎమ్మార్వో పేర్కొన్నట్లు తెలిసింది. రైతుల ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరించి, స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించడం పట్ల స్థానిక రైతులు హర్షంవ్యక్తం చేశారు.భూమి వివాదాల పరిష్కారానికి ఎమ్మార్వో మహేశ్వరి బాయి తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం, రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రైతాంగ సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత

## -పండుగ వాతావరణంలో జరిగిన రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు, (ప్రజా సీమ)జూన్ 16: రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం పండుగ వాతావరణంలో జరి గింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి జిల్లా ఇం చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజ నేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దేశానికీ వెన్నుముక ఐన రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. విత్తనం నాటిన దగ్గరనుండి పండిన పంటకు గిట్టుబాటు దార కల్పించే వరకు రైతుకు అన్ని విధాలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చివరిలో 4. 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 6. 30 లక్షల మంది రైతుల నుండి 9132 కోట్ల రూపాయల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ సీజన్లో కూటమి ప్రభుత్వం 7. 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10.27 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు చేసి 17వేల 455 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి 6 నెలలలకు పైగా బకాయిలు పెట్టిన ధాన్యం కొనుగోలు సొమ్ము 1674 కోట్ల రూపాయలను, నెల రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమచేసి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలోగా రైతుల ఖాతాలకు సొమ్మును జమచేస్తున్నామని మంత్రి చెప్పారు. జిల్లాలో ప్రధానమైన పంట వరి అని, ఆదాయం పెరగాలంటే మార్పు రావాలన్నారు. ఆయిల్ పామ్, కొబ్బరిలో కోకో అంతర పంటగా రైతులు వేస్తున్నారని, వాటి ద్వారా అధిక ఆదాయం సాగిస్తున్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్ సెట్లు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు.

# కన్నుల పండుగాలా కంచెర్ల శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం

## - హాజరైన ఎమ్మెల్యే,ప్రముఖ నాయకులు,మాజీ సైనికులు
## - పూలమాలలు,శాలువాలలతో ఘనసత్కారం





మదనపల్లె (ప్రజా సీమ) : డిఫెన్స్ వెటరన్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకారం మహోత్సవం కనులు పండుగలా జరిగింది.మంగళవారం బుగ్గ కాలువ ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా,పెద్దసంఖ్యలో రాజకీయ పార్టీల నాయకులు,మాజీ సైనికులు,సీనియర్ సిటిజన్స్,విశ్రాంత ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు, అభిమానులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిఫెన్స్ వెటరన్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్,జాతీయ అధ్యక్షులు రామస్వామి,కంచర్ల శ్రీనివాసులు నాయుడుచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం పలువురు నాయకులు, అభిమానులుమాజీ సైనికులు,కంచర్ల శ్రీనివాసులు నాయుడును కలుసుకొని శాలువా,పూలమాల,పుష్ప గుచ్ఛాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాజీ సైనికులకు,సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను ప్రశంసించారు. జిల్లా పరిధిని ధాటి రాష్ట్రవ్యాప్తంగా మాజీ రక్షణ దళాలకు రాష్ట్ర అధ్యక్షులుగా ఆయన నిస్వార్థంగా సేవలు అందించి అందరి అభిమానాన్ని చూరగొంటారని పేర్కొన్నారు.మాజీ సైనికులకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన,తానున్నానంటూ ముందుండి పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా చేయడంలో ఆయన సమయస్ఫూర్తి ఆదర్శనీయమని కొనియాడారు.మాజీ సైనికుల సమస్యలతోపాటు ప్రజాహితం కోసం ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు.అనంతరం కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను,నిజాయితీతో,నిస్వార్థంగా నిస్కల్మషంగా నిర్వ హిస్తానని ప్రకటించారు.తన బాధ్యతలకు వన్నెతీసుకువచ్చే విధంగా సేవలు అందించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.తనకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా,నాయకులు రాటకొండ బాబు రెడ్డి,రాందాస్ చౌదరి,జంగాల శివరాం రాయల్, నరేష్ కుమార్ రెడ్డి,శ్రీరామ రామాంజనేయులు,మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,ఏపీపీ గణపతి,జింక వెంకటా చలపతి,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు,సీడ్ మల్లికార్జున నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్,సిరివేలు చరణ్,రాటకొండ మధు బాబు,శేషాచలపతి నాయుడు,తులసీధర్ నాయుడు,బోర్వెల్ వెంకటేష్,కనుగొండతోపాటు కంచర్ల చింటూ,మాజీ సైనికులు,విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు,అభిమానులు పాల్గొన్నారు.

# జ్యోతి సిద్దేశ్వరుని దర్శించుకున్న తాసిల్దార్ విజయ్ కుమార్



సిద్ధవటం (ప్రజా సీమ) :శ్రీశైల దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయాన్ని మంగళవారం సిద్ధవటం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ సంప్రదాయాలతో ఆయనకు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయ అర్చకులు ప్రవీణ్ ఆలయ విశిష్టత గురించి తాసిల్దార్ కు తెలియజేశారు మండల తాసిల్దార్ విజయకుమార్ మాట్లాడుతూ సిద్ధవటం మహా పుణ్యక్షేత్రం అని పెన్నా నది తీర ప్రాంతంలో ఎన్నో మహిమగల పుణ్యక్షేత్రాలు ఉన్నాయని సిద్ధులు తపస్సు చేసిన సిద్ధవటం అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# కంచర్ల శ్రీనివాసులు నాయుడు సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ప్రశంసలు





మదనపల్లె (ప్రజా సీమ) : మాజీ రక్షణ దళాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.మంగళవారం స్థానిక ఎన్.వి. ఆర్ కళ్యాణ మండపం నందు జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులుగా,నిస్వార్థంగా సేవలు అందించిన కంచర్ల శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా ప్రజలందరికీ సుపరిచితులని కొనియాడారు.ఆయన సేవలను ఆంధ్రప్రదేశ్ మాజీ రక్షణ దళాల సభ్యులకు,కులమత రాజకీయాల కతీతంగా అందిస్తారనడంలో అతిశయోక్తి లేదని పేర్కొన్నారు.మదనపల్లెకు హిందూ స్మశాన వాటికను సాధించడంతోపాటు ప్రజలకు వైకుంఠ రథాన్ని పరిచయం చేసిన గొప్ప వ్యక్తిగా ఆయన చెరగని ముద్రను వేసుకున్నారని తెలిపారు.పండుగ వాతావరణంలో జరిగిన కంచర్ల శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం మహోత్సవమే ఆయన కున్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు.భగవంతుడు ఆయనకుఆయురారోగ్యాలను,ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించి,మాజీ సైనికులకు,సమాజానికి భవిష్యత్తులోనూ మరింతగా సేవలు అందించే అవకాశాన్ని కల్పించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పీర్ నాగరాజ,పాలేటి,మహమ్మద్ ఆలీలు పాల్గొన్నారు.

# రౌడీ లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

## -ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్ ల నేర సమీక్షలో కడప జిల్లా ఎస్.పి షెల్కేనచికేత్ విశ్వనాథ్





కడప జూన్ 16(ప్రజా సీమ): స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన సి ఈ ఐ ఆర్ ఈ-సాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ- సమ్మన్స్, ఈ- ప్రాసిక్యూషన్స్ తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్ ల పోలీస్ అధికారులతో నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు జిల్లా ఎస్.పీ గారు స్మార్ట్ పోలీసింగ్ మాడ్యూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ-ఆఫీస్ ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని ఎస్.పి గారు ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ని వినియోగించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను త్వరితగతిన రికవరీ చేయాలనీ ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ ను మరింత విస్తృతం చేయాలని, క్షేత్ర స్థాయిలో తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు.రౌడీ లపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ షీటర్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. క్రమం తప్పకుండా రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై గ్రా.ణ యాక్ట్ తో పాటు జిల్లా బహిష్కరణ కు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లాడ్జి లలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.దొంగతనాలు జరగకుండా రాత్రి, పగలు గస్తీ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన ప్రాపర్టీ నేరాలలో సొత్తు రికవరీ చేయాలని, రికవరీ శాతం పెంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.మహిళలపై నేరాలు జరగకుండా శక్తి టీముల నిఘా పెంచాలని ఆదేశించారు. సమావేశంలో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పీ యు. విభు కృష్ణ, రాజంపేట ఏ.ఎస్.పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్లలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# వెలుగు చిన్నారులు,సిబ్బందికి విలేజ్ రెస్టారెంట్ యజమాని విందు

## - స్నేహిత పుట్టినరోజు వేళ తులసీరామ్ గొప్పమనసు




మదనపల్లె (ప్రజా సీమ) : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలోని దివ్యాంగులు మరియు వృద్దులకు తులసిరాం తన శ్రేయోభిలాషి అయిన స్నేహిత పుట్టినరోజు వేళ పుంగనూరు రోడ్ నందు గల తన విలేజ్ రెస్టారెంటులో విందు ఏర్పాటు చేసి గొప్పమనసు చాటుకున్నారు.ముందుగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు,వృద్దులకు విందు భోజనం వడ్డించారు.అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేయగా అందరు కలిసి స్నేహితకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తులసీ రాం మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదినాన్ని మీ అందరి మధ్యలో జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని,ప్రతి సంవత్సరం జూన్ 15వ తేదీన వెలుగు సంస్థలో భోజనాలు ఏర్పాటు చేస్తామన్నారు.అనంతం వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత జన్మదిన వేడుక సందర్భంగా మా అందరికి భోజనాలు ఏర్పాటు చేసిన తులసి రాంకి మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.యం.ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు సిబ్బంది దాత తులసి రాంకి శాలువాతో సత్కరించి,మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో విలేజ్ రెస్టారెంట్ యజమాని తులసిరాం,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు సూపరింటెండెంట్ యం.ఉదయ్ కుమార్ రెడ్డి,ఈసీ మెంబర్ యం.సుజాత,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ యం.స్వీటీ,సిబ్బంది,దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.

# సర్ ప్రోగ్రాం లో పాల్గొన్న స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు




సిద్ధవటం( ప్రజా సీమ):రాజంపేట నియోజవర్గం సిద్ధవటం మండలంలో ని మాధవరం వన్ గ్రామ పంచాయతీలోని బూత్ నెంబర్ 30. 31. 33 34.35.36.లలో బి ఎల్ ఓ. బి ఎల్ ఎ లతో కలిసి సర్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఏపీ స్టేట్ నూర్ భాషా / దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ నాగూర్ వీరభద్రుడు మాట్లాడుతూ భారతదేశ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన గణన ఫారం ఓటరుకు ఇవ్వడము జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ తీసుకున్న ఈ నిర్ణయం వలన ఓటర్ లిస్టును ప్రక్షాళన చేయడంతోపాటు దొంగ ఓట్లు చనిపోయిన ఓట్లు గ్రామాల్లో లేని ఓట్లు అన్ని తొలగిపోయి నిజమేనా ఓటర్ల లిస్టు తయారు చేయడమే ఈ సర్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ లు చీరాల సుబ్బరాయుడు రామకృష్ణ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య ఉపాధ్యాయుడు సిద్ధారెడ్డికి అరుదైన గౌరవం

## - ఫిన్లాండ్ జరిగే అంతర్జాతీయ శిక్షణా తరగతులకు ఎంపిక






మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన 29 మంది ఉపాధ్యాయులను అంతర్జాతీయ స్థాయి శిక్షణకు ఫిన్లాండ్ పంపుతున్నట్లు రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ సంచాలకులు శ్రీనివాసరావు, కమీషనర్, ఎస్.సి.ఆర్.టి డైరెక్టర్ కృష్ణారెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు అన్నమయ్య జిల్లా, పెద్దమండ్యం మండలం, గుడిసివారిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.సిద్ధారెడ్డిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ మూడు విడతలుగా జరుగుతుందని ప్రొఫెసర్లు తెలియజేశారు. మొదటి విడతగా ఈనెల 12 నుండి 17 వరకు విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీలో తుర్కు యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు ఆరి, సారీలు శిక్షణ ఇస్తారన్నారు. రెండవ విడత ఆగస్టు 15 నుండి 28 దాకా ఫిన్లాండులోని తుర్కు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పాఠశాలలను సందర్శించి అక్కడ జరుగుతున్న విద్యా విధానం, పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధ్యాయులు, పిల్లలు, ప్రొఫెసర్లతో చర్చించి అక్కడి విద్యావిధానం మన విద్యావిధానం పోల్చి వివిధ రకాల విద్యా ప్రాజెక్టులను అక్కడ ఉన్న మెరుగైన విద్యా విధానం మన పాఠశాలల్లో ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి శిక్షణ ఇవ్వనన్నారు. మూడవ విడత పిన్లాండులో శిక్షణ ముగిసిన తర్వాత మన రాష్ట్రం, జిల్లాలోని పాఠశాలల్లో ఈ విద్యావిధానాన్ని అమలు చేస్తూ వాటిని ఆన్లైన్ ద్వారా ఫిన్లాండ్ విశ్వవిద్యాలయం పరిశీలిస్తూ మనకు మన ఉపాధ్యాయులకు ఆన్లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ శిక్షణకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, అక్కడ విద్యా విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని తనకు కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# సిద్ధవటం తాసిల్దార్ ను సన్మానించిన టిడిపి నాయకులు

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి



సిద్ధవటం (ప్రజా సీమ): సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో వెలసిన జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి విచ్చేసిన సిద్ధవటం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయముకు ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు చేయించి ఆలయ మర్యాదలతో సాల్వాతా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయం బయట తాసిల్దార్ కు తెలుగుదేశం నాయకులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్, దారపునేని దశరథ రామానాయుడు, సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, స్థానిక నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎండిసి నందు పని చేయు ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి: ఏఐటియూసి



రైల్వే కోడూరు (ప్రజాసీమ ) తిరుపతి జిల్లా ఓబులవారి పల్లె మండలం ఏపీఎండీసీ మంగంపేట బ్రాంచ్ నందు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ ఏపీఎండిసి సంస్థ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. 60 లక్షల టన్నుల బల్క్ టెండర్ ను రద్దు చేయాలన్నారు . ముగ్గురాయిని అమ్మి వేస్తే ఇంకో ఐదు సంవత్సరాలలో బైరైటీస్ ఖనిజం కనుమరుగుతుందని భవిష్యత్తు తరాల కోసం బైరైటీస్ ఖనిజం విదేశాలకు వెళ్లకుండా స్వదేశీ అవసరాలకు మాత్రమే వినియోగించాలి. అప్పుడు మంగంపేట బ్రాంచ్ లో ఉండే కార్మికులకు ఉద్యోగ భద్రత పెరుగు తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఓఎన్జిసి కంపెనీకి గతంలో ఏపీఎండిసి వారు మిల్లుల ద్వారా పౌడర్ సరఫరా చేసి ఆదాయం పొందేవారు. ఓఎన్జిసి కి కావలసిన పౌడర్ టెండర్లు ఏపీఎండిసి వారు పాల్గొనడం లేదు. ఓఎన్జిసి కంపెనీకి డైరెక్టుగా ఏపీఎండిసినే పౌడర్ సరఫరా చేస్తే చాలా ఆదాయం వస్తుందని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు తుమ్మల రాధకృష్ణ, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పోకూరు మురళి మాట్లాడుతూ ఏపీఎండిసి నందు పనిచేయు కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. అందులో ప్రధానమైన సమస్యలైన ఇళ్లు భూములు ఏపీఎండీసీ అభివృద్ధికి ఇచ్చి ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ పద్ధతిలో పనిచేయు వారిని రెగ్యులర్ చేయాలి. రెగ్యులర్ ఉద్యోగులకు మూడు సంవత్సరముల నుండి నిలిపి ఉన్న ప్రమోషన్స్ సీనియారిటీ ప్రకారం అమలు చేయాలి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి. చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలి. పెండింగ్ లో ఉన్నటువంటి చనిపోయిన కార్మికుల డెత్ ఇన్సూరెన్స్ పదిలక్షలు వెంటనే ఇవ్వాలి. రెండు సంవత్సరముల నుండి పెండింగ్లో ఉన్నటువంటి గిఫ్ట్ అమౌంట్ ఇవ్వాలి. దాదాపు 18 సంవత్సరాలు పనిచేసే రిటైర్డ్ అవుతున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వక పోవడం అన్యాయం. లేబర్ కమిషనర్ వద్దకు వెళ్లి అక్కడ కేసు ఫైల్ చేసి వాయిదాల మీద వాయిదాలు జరిగి చర్చలు జరిగిన తరువాత ఇస్తున్నారు. ఇన్ని సంవత్సరాలు సంస్థలో పనిచేసిన కార్మికులకు రిటైర్డ్ అవుతున్న రోజున గ్రాట్యుటీ ఇచ్చి గౌరవ ప్రదంగా పంపిస్తే కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మాధరాజు గంగాధర్ ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దినేష్, హరి, సుదర్శన్, మణికంఠ, చైతన్య, సురేష్ బాబు, నరసింహచారి, భానుప్రకాష్, సాయి, విజయ్ కృష్ణ,, నరసింహులు, విజయ్, భాష, సుబ్రహ్మణ్యం, రాజాచారి, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, భవదీస్, మనోజ్, రసూల్, గంగాధర్ త్రివేణి కార్మిక సంఘం నాయకులు కలిశెట్టి నాగరాజు, కే. సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, హరికృష్ణ, బాలు, యామల సుబ్రహ్మణ్యం కార్మికులు పాల్గొన్నారు.

# చైతన్య చిన్నారుల సమక్షంలో జాఫర్ బాషా జన్మదిన వేడుకలు

## - చిన్నారులకు తినుబండారాలు, పండ్లు పంపిణీ







మదనపల్లె (ప్రజా సీమ) : యువశక్తి టీం ఫౌండర్ కలిచెట్ల రెడ్డి గణేష్ ఆధ్వర్యంలో కో-ఫౌండర్ జాఫర్ బాషా పుట్టినరోజుని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా ఆశ్రమంలోని చిన్నారులతో వారి విలువైన సమయాన్ని గడిపి పిల్లలకు ఇష్టమైన తినుబండారాలు, పండ్లు ఎగ్ పప్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ యువశక్తి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది దాతలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు పరిచయం చేస్తూ వారి ఇంటిలోని శుభకార్యాలను, సంస్థలోని పిల్లలకు అన్నదానం, విద్యాదానం, నిత్యవసర సరుకులు ద్వారా సాయపడుతున్నటువంటి యువశక్తి ఫౌండర్ గణేష్, వారి మిత్రబృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి సంస్థ జ్ఞాపికను అందజేశారు. అనంతరం రెడ్డి గణేష్ మాట్లాడుతూ యువత సేవాకార్యక్రమాలలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. చైతన్య సంస్థలో సేవాకార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కితాబునిచ్చారు.

# వైస్ ఎంపీపీ ను పరామర్శించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వే కోడూరు (ప్రజా సీమ ) చిట్వేల్ మండలం అగ్రహారం గ్రామం నందు ఇటీవలే గుండెకు శస్త్రచికిత్స చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైస్ ఎంపీపీ సుబ్రమణ్యం రెడ్డి ని అయన స్వగృహానికి వెల్లి పరామర్శించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ హరిక్రిష్ణ రెడ్డి, సుబ్రమణ్యం రాజు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి రెడ్డి, మాజీ సర్పంచ్ బై శంకర్ రెడ్డి, ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, రాజా రెడ్డి, శ్రీరాములు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వైద్యశాల తనిఖీ చేసిన ఎక్సైజ్ సీఐ రాజశేఖర్



సిద్ధవటం( ప్రజా సీమ) :మండల కేంద్రమైన సిద్ధవటం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మంగళవారం ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం డాక్టర్ చిరంజీవి రెడ్డి సమక్షంలో రోగులకు ఉపయోగించే స్పిరిట్ నిలువలు రికార్డ్ పరంగా సరి పోల్చడం జరిగిందని రోగులకు స్పిరిట్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "యోగా కేవలం ఒక వ్యాయామ విధానం కాదు...








నెల్లూరు,(ప్రజా సీమ) జూన్ 16 : "యోగా కేవలం ఒక వ్యాయామ విధానం కాదు... అది భారతీయ సంస్కృతి, సనాతన జ్ఞానం, జీవన విధానానికి ప్రతీక. వేల ఏళ్ల క్రితం భారత ఋషులు ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక యోగా" అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల యోగా ఔన్నత్యాన్ని వివరించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం విడవలూరు మండలం రామతీర్థం సాగరతీరం వద్ద నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, యోగా సాధకులు, స్థానిక ప్రజలు పాల్గొని యోగాసనాలు ఆచరించారు. యోగా గురువు డాక్టర్ స్వప్న యోగాసనాల ప్రత్యేకతను, వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ అందరితో యోగాభ్యాసం చేయించారు. సముద్ర కెరటాల మధుర నాదాలు, ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం, భారీగా విచ్చేసిన యోగా సాధకుల ఆసనాలతో రామతీర్థం సాగరతీరం యోగా చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. యోగా గొప్పతనాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం సార్థకత చేకూర్చింది. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూలి, యోగా ద్వారా భారతదేశం విశ్వానికి శాంతి, ఆరోగ్యం, సమతుల్య జీవన విధానాన్ని అందిస్తూ 'విశ్వగురు'గా తన ప్రత్యేకతను మరోసారి చాటుతోందన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడులు, అనారోగ్య సమస్యలకు యోగం సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తోందన్నారు. ఏ వ్యాయామం చేయాలన్నా ఏదో ఒక ఉపకరణం అవసరమవుతుందని, కానీ యోగా చేయడానికి మనసు, సంకల్పం ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. శరీరం, మనసు, ఆత్మల సమన్వయమే యోగమని, భారతదేశం ప్రపంచానికి అందించిన ఈ మహోన్నత వారసత్వం నేడు కోట్లాది మంది జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందన్నారు. అందుకే యోగం భారతీయ సంస్కృతికి చిరునామాగా, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన గొప్ప సాధనంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింద న్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతతను పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడు తూ, సామాన్య ప్రజలకు యోగాను మరింత చేరువ చేయాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజలందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# యోగా పోటీలు నేటితో విజయవంతంగా ముగిశాయి





మచిలీపట్నం, (ప్రజా సీమ) జూన్ 16: యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో వివిధ రకాల యోగా పోటీలు నేటితో విజయవంతంగా ముగిశాయి. ఈనెల 7 తేదీ నుండి గ్రామస్థాయిలో, 10వ తేదీ నుండి మండల స్థాయిలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగ పోటీలు నిర్వహించారు. ఈనెల 14 తేదీన మొదలైన జిల్లా స్థాయి పోటీలు 16వ తేదీ మంగళవారంతో ముగిశాయి. జిల్లా స్థాయిలో నగరంలోని జెడ్పీ కన్వెన్షన్ హాలులో జూనియర్లు, యువతీ యువకులు, వయోవృద్ధుల విభాగాలలో యోగా పోటీలు నిర్వహించారు. మూడవ రోజు జిల్లా స్థాయి పోటీలలో యోగా పాటలు, నినాదాలు,వ్యాసరచన, ఛాయాచిత్రాలు, క్విజ్ అంశాలపై జూనియర్, సీనియర్ల విభాగాలలో పోటీలు నిర్వహించారు. యోగ పోటీలు పాటల అంశంలో జూనియర్ భాగంలో యు రామకుమారి, సీనియర్ల విభాగంలో ముదిగొండ శాస్త్రి విజేతలుగా నిలిచారు. నినాదాలు అంశంలో జూనియర్ల విభాగంలో బి ప్రత్యూష, వ్యాసరచన అంశంలో జూనియర్ల విభాగంలో ఎన్ సరిత, ఛాయాచిత్రాల అంశంలో జూనియర్ విభాగంలో పి నాగమణి, క్విజ్ అంశంలో జూనియర్ విభాగంలో యు రామకుమారి విజేతలుగా ఎంపికయ్యారు. అన్ని అంశాలలోనూ సీనియర్ విభాగంలో ముదిగొండ శాస్త్రి ప్రతిభ చూపి విజేతగా నిలవడం చెప్పుకోదగ్గ విశేషం. ఈ యోగా పోటీలకు న్యాయ నిర్ణయితలుగా జి కృష్ణ, మద్దాల చింతయ్య, ఎన్ వి ఆర్ భాష్యం, యు. కార్తీక్, ఆర్ డి ప్రసాద్ వ్యవహరించారు. యోగా పోటీలను ఆయుష్ అధికారులు డాక్టర్ వాహిని, డాక్టర్ మానస, డాక్టర్ సుమిత్ర, డాక్టర్ రత్నకుమారి పర్యవేక్షించారు

# జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో త్రాగునీరు అందించిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్



(ప్రజా సీమ) జూలై 16, (ముదినేపల్లి): జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు త్రాగునీటి సమస్యని ఎదుర్కొంటున్నారని తెలిసి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తన సొంత ఖర్చుతో బోరు పంపును వేయించి త్రాగునిటీ అందించి,అందరి వ ం న ్న న ల న ం పొందుతున్నారు. వైష్ణవి మాట్లాడుతూ తన దగ్గరకు వచ్చిన సమస్యలపై పరిష్కార దిశగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు.నాతండ్రి డాక్టర్ మనోజ్ కి కూతురుగా పుట్టటం నా అదృష్టంగా భావిస్తున్నాను ప్రతి సమస్య పై నాకు అన్ని విధాలుగా నాతండ్రి మనోజ్ చేయుత నందిస్తూన్నరన్నారు.ఏ పాఠశాలలో నైన త్రాగు నీటి సమస్యలు వున్న తమకు తెలియచేసిన చో తమ వంతుగా పరిష్కారానికి కృషి చేస్తామని వైష్ణవి, డాక్టర్ మనోజ్ లు తెలియచేసారు ఈ కార్యక్రమం లో అధ్యాపాకులు,విద్యార్థిని, విద్యార్థులు,పాల్గొన్నారు

# ఇసుక అక్రమ దందాకు అడ్డుకట్ట వేయండి

## - జిల్లా కలెక్టర్ - బాలాజీకి పాపవినాశనం గ్రామస్తుల వినతి



(ప్రజా సీమ) జూన్ 16,మచిలీపట్నం: ఘంటసాల మండలం పాప వినాశనం గ్రామంలోని కృష్ణానది గర్భంలో రాత్రి సమయంలో గుట్టు సప్పుడు కాకుండా జరుగుతున్న అక్రమ ఇసుక దందాను నివారించాలని ఆ గ్రామస్తులు మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఘంటసాల మండలం వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం ఈనెల 1వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు నదీ గర్భంలో ఇసుక బుసక తవ్వకూడదన్న నిబంధనలను పక్కనపెట్టి ఇసుక కాంట్రాక్టర్ ఈ అక్రమ ఇసుక దందా ను కొనసాగిస్తున్నాడన్నారు. రాత్రి వేళల్లో జెసిబి లతో వందలాది టిప్పర్లను లోడ్ చేసి అక్రమంగా విక్రయించుకుంటున్నారన్నారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పక్కనే ఉన్న తమ ఆది ఆంధ్ర ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ చెందిన లంక వ్యవసాయ భూములు వరద సమయంలో కోసగురయ్య ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ రిచ్ కొనసాగిన సమయంలో కాంట్రాక్టర్ పగలు రాత్రి తేడా లేకుండా టిప్పర్లను అధికలోడుతో విక్రయించుకున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కాకుండా అధిక విస్తీర్ణంలో తవ్వకాలు జరిపారన్నారు. ప్రస్తుతం ఇసుక తవ్వకాల నిషేధం ఉన్న చదివేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ ఇసుకను అక్రమంగా విక్రయించుకుంటున్నారన్నారు. ఈ ఇసుక అక్రమ దందాను నివారించేందుకు రీచ్ వద్ద బాటలకు గండ్లు కొట్టాలని వారు కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఇసుక అక్రమ తరలింపు పై మంగళవారం పత్రికల్లో వార్తలు వచ్చాయని దీనిపై చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

# న్యాయపరంగా రాజ్యాంగ వెలుగులో క్రైస్తవ హక్కులు సాధిద్దాం

## - మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్








తణుకు (ప్రజా సీమ) : జూన్ 16: పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పాస్టర్స్ మరియు క్రైస్తవుల, దళితుల ఆధ్వర్యంలో తణుకు పట్టణంలోని పద్మశ్రీ ఏసి కళ్యాణ మండపం నందు నిర్వహించిన "రాజ్యాంగ వెలుగులో క్రైస్తవ హక్కులు" కార్యక్రమం విజయవంతమైంది. మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం ప్రార్థన, పాటలతో ప్రారంభించగా పలువురు రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన హక్కులపై, దళితులు, దళిత క్రైస్తవులకు, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ రాజ్యాంగ వెలుగులో క్రైస్తవ హక్కుల ప్రధాన అంశముగా మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత వివిధ మతాలు, కులాలు, సంప్రదాయాల మధ్య ఐక్యత సాధ్యమా అని బ్రిటిష్‌లు ప్రశ్నించిన సమయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాన హక్కులతో రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.దేశంలోని దళితులు, ముస్లింలు సహా అన్ని వర్గాలు భారతదేశాన్ని తమ దేశంగా గౌరవంగా భావించడానికి రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు.ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-25 ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పిస్తుందని, ఏ మతాన్నైనా స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసే హక్కు ఉందన్నారు.మత స్వేచ్ఛ హక్కును అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించారు.యాంటీ కన్వర్షన్ చట్టాలు అమలులో ఉన్న రాష్ట్రాల్లో క్రైస్తవులు ఒత్తిడులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరో దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా యాంటీ కన్వర్షన్ చట్టం వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.యాంటీ కన్వర్షన్ చట్టాల వల్ల పాస్టర్లపై తప్పుడు కేసులు నమోదయ్యి, వారిపై మతోన్మాదులు దాడులకు తెగబడే ప్రమాదం ఉందని అన్నారు. రాజ్యాంగపరమైన పదవిలో ఉండి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.దళిత క్రైస్తవులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని, అలాంటి వ్యాఖ్యలకు క్రైస్తవ సమాజం భయపడకుండా, రాజ్యాంగం కల్పించిన హక్కులతో స్పందించాలని పిలుపునిచ్చారు.ప్రజల పన్నుల ద్వారానే ప్రజాప్రతి నిధులు జీతాలు పొందుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను గౌరవించాలని సూచించారు. చర్చిల నిర్మాణం, ఆరాధన కార్యక్రమాల నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చర్చిల ఆర్థిక వనరులను లక్ష్యంగా చేసుకుని చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వ ఉద్యోగులు చర్చిలకు వెళ్లడాన్ని కూడా కొందరు టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు.ఎస్సీ జాబితాలో ఉద్యోగాలు పొందిన కొందరి కుల ధృవపత్రాలపై విచారణలు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు.మత స్వేచ్ఛ లేకపోతే రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటుందని పేర్కొన్నారు.రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కొరకు ఏలూరులో జూన్ 28వ తేదీన నిర్వహించనున్న భారీ క్రైస్తవ సభలో డినామినేషన్ల బేధం లేకుండా లక్షలాదిమంది పాల్గొని తమ శక్తిని, ఉనికిని చాటాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్న రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.దళిత ఓట్లు వద్దన్నా రఘురామకృష్ణంరాజు దళితులు చెలించే పన్నులు ద్వారా నెలకు ఏడు లక్షలు జీతం, ఇతర అలవెన్సులుతో పాటు ప్రభుత్వ వాహనాలను వినియోగించుకోవడానికి సిగ్గు లేదా నీకు దమ్ముంటే పదవి కి రాజీనామా చెయ్యి అంటూ ఛాలెంజ్ విసిరారు.జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా "బర్త్ రఫ్ రఘురామ బాయ్ కట్ రఘురామ" నినాదంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆకివీడు గుంతెనమ్మ ఆలయ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తారు.భావితరాల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం అవసరమని, దళిత క్రైస్తవుల ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. తణుకు నియోజకవర్గ దైవసేవకుల ఆధ్వర్యంలో మరియు దళిత నాయకులు సహకారముతో "రాజ్యాంగ వెలుగులో క్రైస్తవ హక్కులు" కార్యక్రమముల అధ్యక్షులుగా బిషప్ మల్లిపూడి హరత్ బాబు వ్యవహరించగా,దైవసేవకుల ప్రతినిధిగా టియుపిఎఫ్ గౌరవ అధ్యక్షులు పాస్టర్ ఓ.మనోజ్ బాబ్, దళిత నాయకులు ఉద్యోగస్తుల ప్రతినిధిగా ఉద్యోగి మురాల సుధాకర్,పాస్టర్లు జే.యన్.రావు, యం.యేసురత్నము,కె.సైమన్ పాల్,కె. బ్లెస్సింగ్ రాజ్,పి.ఐజాక్ బ్రెన్ హేం, కొయ్యే షారోన్ రాజు,కె.డేవిడ్ బాబు,స్టాన్లి విస్లే, వై.యెహోషువా, ఏ.ఆగమనరావు, పి.యేసుబాబు,కె. రాజారావు,చిరంజీవి,దళిత నాయకులు కోణాల భీమారావు, వెన్నపు సుధాకర్, ఉందుర్తి రాజ్ కుమార్, గంజి మధు,నేతల నాని,పొట్ల సురేష్,ఎస్.వి.జాకబ్ బాబు,పెనుమాల రాజేష్,మాల్యాద్రి, మురళి, న్యూస్ ఎడిటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు, సీనియర్ జర్నలిస్ట్ గుత్తుల సాల్మన్ దొర, ప్రముఖ దైవ సేవకులు, దళిత నాయకులు, క్రైస్తవ నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ అభిమానులు, మహిళలు,దళిత యువత పాల్గొన్నారు.

# 12లక్షల 25 వేలు పలికిన జెయింట్ వీల్ వేలం పాట

## - ముగిసిన లక్ష్మి నారసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల వేలం పాట




సింగరాయకొండ, (ప్రజా సీమ): లక్ష్మి నారసింహ స్వామి క్షేత్రంలో ఈ నెల 24 వ తేదీ నుండి శ్రీ యోగానంద లక్ష్మి నారసింహ శ్రీ వరాహ లక్ష్మి నారసింహ క్షేత్రంలో ధర్మకర్తల మండలి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ లో నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన వేలం పాటలు జెయింట్ వీల్ నిర్వహణ, కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కొరకు గతం లో కన్నా ఎక్కువ కి పాట దారులు ముందుకు రాక పోవడం తో పలు మార్లు వాయదా పడ్డాయి. భక్తులకు సౌకర్యాలు కల్పించడం ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆర్థికంగా ఉపయోగ పడేవిధంగా ఉండాలని భావించిన ధర్మ కర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని పోటీ దారులకు ఇచ్చిన అవకాశం ఫలవంతం కావడం తో జెయింట్ వీల్ నిర్వహణ కి పాట దారుడు 12 లక్షల 25 వేల వరకు రావడం తో వేలం నిర్వహణ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ కందుకూరు పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ వేలం పాట ముగించారు. అదే విధంగా కొండ మీద బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కొరకు ఒక లక్ష యాభై రెండు వేలకు పాటు పోవడం తో పాట ముగించారు. వేలం పాట ముగియడం తో బ్రహ్మోత్సవాల నిర్వహణ కార్యక్రమాలు ఊపు అందుకున్నాయి.ఈ వేలం పాట నిర్వహణ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు,దేవాదాయ ధర్మాదాయ శాఖ కందుకూరు పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ గుప్త, ఆలయ కార్యనిర్వహణ అధికారి పాతకోట కృష్ణవేణి, ధర్మ కర్తల మండలి సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, నారసింహ స్వామి మోతకాపులు, భక్తులు పాల్గొన్నారు.

# నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

ఒంగోలు, (ప్రజా సీమ)జూన్ 16 : నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, అధికారులను ఆదేశిం చారు. ఈ నెల 21వ తేదీన ఒంగోలు నగరంలో నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి ఒంగోలు నగరంలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసారు.

# ఆరోగ్యం

## వేసవిలో కూల్ వాటర్ తాగితే బరువు పెరుగుతారా.. డాక్టర్లు ఏం చెబుతున్నారంటే?



వేసవిలో మండే ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది ఎక్కువగా చల్లటి నీళ్లను తాగుతూ ఉంటారు. వేడికి చెమటతో శరీరంలోని తేమ కోల్పోతే దాహం ఎక్కువగా వేస్తుంది. అప్పుడు చాలా మందికి ఫ్రిడ్జ్‌లో పెట్టిన చల్లటి నీరు లేదా ఐస్ వాటర్ తాగాలనే ఆలోచన వస్తుంది. చల్లటి నీరు తాగితే ఒళ్లు చల్లబడినట్టు అనిపిస్తుంది కూడా. అయితే చల్లటి నీళ్లు తాగితే బరువు పెరిగిపోతారనే భావనలో చాలా మంది ఉన్నారు. అసలు నిజంగానే చల్లటి వాటర్ తాగితే బరువు పెరుగుతారా? కానీ దీని వెనుకున్న వైద్య పరమైన నిజాలు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

చల్లటి నీరు దాహానికి చెక్, కానీ జీర్ణానికి?

నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఇది శరీరంలోని జీవక్రియల నిర్వహణకు కీలకం. అయితే నీరు ఎంత తాగాలో, ఎలా తాగాలో కూడా అంతే ముఖ్యమైన విషయం. చల్లటి నీరు తాగడం వల్ల శరీరంపై కొన్ని ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశముంది. ముఖ్యంగా జీర్ణక్రియపై ఇది ప్రభావం చూపే అవకాశం ఎక్కువ.

ఆహారం తిన్న వెంటనే లేదా తినే సమయంలో చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. ఎందుకంటే చల్లదనం వల్ల జీర్ణ ఎంజైముల పని తీరుపై ప్రభావం పడుతుంది. దీనివల్ల ఫుడ్ ప్రాసెసింగ్ నెమ్మదిగా జరగవచ్చు. దీంతో అజీర్ణం, ఉబ్బసం వంటి సమస్యలు తలెత్తవచ్చు.

బరువు పెరగడం లేదా తగ్గడంలో నీటి పాత్ర ఎంత?

చల్లటి నీళ్లు తాగితే బరువు పెరుగుతుందనే భావన అపోహ మాత్రమే. నీటిలో ఎలాంటి కేలరీలు ఉండవు. నిజానికి, మనం చల్లటి నీరు తాగినప్పుడు శరీరం కూడా కొంచెం కూల్ అవుతుంది. అయితే మళ్ళీ శరీరం తన ఒరిజినల్ ఉష్ణోగ్రతకు రావడానికి సాధారణం కంటే ఎక్కువ ఎనర్జీ ఉపయోగిస్తుంది. దీంతో కొంతమేర కాలరీలు ఖర్చవుతాయనే అభిప్రాయం కూడా ఉంది. కానీ ఇది చాలా స్వల్పంగా ఉండటంతో, దీని ఆధారంగా బరువు తగ్గుతారని భావించడం తగదు.

ఎప్పుడు, ఎంత నీరు తాగాలి? ఆరోగ్య నిపుణుల ప్రకారం, ప్రతి కిలో శరీర బరువుకి సగటున 30–35 మిల్లీ లీటర్ల నీరు అవసరం. అంటే 60 కిలోల వ్యక్తికి కనీసం 2 లీటర్లు, ఎక్కువగా 2.5 లీటర్ల వరకు నీరు అవసరం. అయితే ఇది వాతావరణం, దేహ చురుకుదనం, చెమట వంటి అంశాలపై ఆధారపడి మారవచ్చు. శరీరానికి గట్టి వత్తిడి లేకుండా ఉండాలంటే, జాగ్రత్తగా సమయానుసారంగా నీరు తాగడం మంచిది.

జీర్ణ వ్యవస్థలో సమస్యలు గొంతు నొప్పి, ఇన్ఫెక్షన్లకు అవకాశం తలనొప్పి లేదా మైగ్రైన్‌లను ప్రేరేపించే అవకాశాలు శరీరం శీతలమై వెచ్చదనం కోల్పోయే ప్రమాదం మంచి అలవాటు ఏమిటంటే.. గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీరు తాగడం ఆరోగ్యానికి ఉత్తమం. మితంగా, తగిన సమయంలో నీరు తాగడం ద్వారా శరీర హైడ్రేషన్‌ను సమతుల్యం చేసుకోవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీటిని తాగడం జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. వంట తరువాత గోరువెచ్చని నీటిని తాగడం కూడా మంచిదే. సంక్షిప్తంగా చెప్పాలంటే, వేసవిలో చల్లటి నీరు తాగడం తాత్కాలికంగా ఉపశమనం కలిగించినా, దీర్ఘకాలంలో జీర్ణ సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే గది ఉష్ణోగ్రతలో ఉండే నీటిని తాగడం ఆరోగ్యంగా ఉంటుందని నిపుణుల సూచన.

## తమిళనాడు స్టైల్ మామిడికాయ పచ్చడి..



వేసవి అంటే తెలుగు వారి ఇంట్లో మామిడికాయ పచ్చడి ఉండాల్సిందే. వేడి వేడి అన్నంలో ఈ పచ్చడి వేసుకొని తింటే.. ఎంత కమ్మగా ఉంటుందంటే చెప్పడానికి కూడా నోట్లో లాలాజలం నిండి ఉంటుంది. అంత కమ్మగా ఉంటుంది. ఒక్కరోజు కూడా ఈ పచ్చడి లేని రోజు ఉండదంటే అతిశయోక్తి కాదేమో! అయితే ప్రతిసారీ చేసే విధానాన్ని మార్చి, కొత్త రుచిని ఆస్వాదించాలనుకునేవారికి ఈసారి తమిళనాడు స్టైల్ మామిడికాయ పచ్చడి ట్రై చేయండి. తమిళనాడు స్టైల్ పచ్చడి ప్రత్యేకత ఏమిటంటే.. దీన్ని సరైన కొలతల్లో చేస్తే సంవత్సరం పాటు మెత్తబడకుండా, రంగు మారకుండా నిల్వ ఉంచవచ్చు. ఇప్పుడు ఈ ఆసక్తికరమైన పచ్చడి ఎలా తయారుచేయాలో చూద్దాం.

కావలసిన పదార్థాలు: మామిడికాయ ముక్కలు – 1.5 కిలోలు (పుల్లగా ఉండే మామిడికాయలు ఉత్తమం) రాళ్ల ఉప్పు – 1/2 కప్పు ఆవాలు – 50 గ్రాములు మెంతులు – 3 చెంచాలు కారం పొడి – 1 కప్పు ఇంగువ – 1.5 చెంచాలు.

తాలింపుకు: నువ్వుల నూనె – 1.5 కప్పులు ఆవాలు – 4.5 చెంచాలు మెంతులు – 3 చెంచాలు ఇంగువ – 1/4 చెంచా పసుపు – 1 చెంచా తయారీ విధానం: 1. మామిడికాయల ప్రాసెసింగ్: ముందుగా మామిడికాయలను బాగా కడిగి పూర్తిగా తడి లేకుండా తుడిచేసుకోవాలి. తర్వాత వాటిని సమాన ముక్కలుగా కోసుకోవాలి. ముక్కలపై ఉండే సన్నని పొరను తీసి, వాటిని ఒక గుడ్డపై పెట్టి గాలిలో 1 గంటవరకు ఆరనివ్వాలి.

2. ఉప్పు తయారీ: రాళ్ల ఉప్పును గ్రైండర్‌లో వేసి మెత్తగా చేసి పక్కన పెట్టుకోవాలి. 3. పచ్చడి మిశ్రమం: ఆరిన మామిడికాయ ముక్కలపై ఉప్పు చల్లి కలిపి కొన్ని గంటలు పక్కన ఉంచాలి. మరోవైపు పాన్‌లో ఆవాలు, మెంతులు కొద్దిగా వేయించి, చల్లారిన తర్వాత మిక్సీలో పొడి చేసుకోవాలి. ఈ పొడి, కారం, ఇంగువను కలిపి మామిడికాయ ముక్కలలో వేసి బాగా కలపాలి. 4. తాలింపు తయారీ: నూనెను వేడి చేసి అందులో ఆవాలు, మెంతులు వేయించి, తర్వాత ఇంగువ, పసుపు కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారిన తర్వాత పచ్చడిలో కలిపి మెత్తగా కలపాలి. 5. నిల్వ ప్రక్రియ: పచ్చడిని గాజు జాడీలో వేసి పై మూత వేసి, పైగా కాటన్ గుడ్డ కట్టి గట్టిగా తాడుతో కట్టి ఉంచాలి. మూడు రోజులు ప్రక్కకెవ్వరూ తాకని ప్రదేశంలో ఉంచాలి. తర్వాత బయటకు తీసి మరోసారి కలిపి, అవసరమైతే ఇంకొంచెం ఉప్పు కలిపి నిల్వ ఉంచుకోవాలి. ముఖ్యమైన సూచనలు: గాజు జాడీలు లేదా గాజు జార్లే ఉపయోగించాలి. ప్లాస్టిక్, స్టీల్ పాత్రలు పచ్చడి నాశనం చేస్తాయి. ఆవాలు, మెంతులు సరిగ్గా వేయించకపోతే పచ్చడికి బూజు వచ్చే అవకాశం ఉంటుంది. నూనె పూర్తిగా చల్లారిన తర్వాతే పచ్చడిలో కలపాలి. నిల్వ ఉంచే చోట చల్లగా, పొడి వాతావరణం ఉండాలి. ఫైనల్ టచ్: వేడి అన్నంలో ఈ పచ్చడి, కాస్త ముద్దపప్పు, నెయ్యితో కలిపి తింటే ఆ రుచి మాటల్లో వర్ణించలేనిది. ఇది ఒక్కసారి తయారుచేస్తే నెలలు నెలల పాటు నిల్వ ఉంటుంది. మీ ఇంట్లో కూడా ఈ తమిళశైలి మామిడికాయ పచ్చడి ట్రై చేసి చూడండి.. కొత్తదనం, రుచిని అనుభవించండి!




## మునగకాయ టమాటో కాజు కర్రీ..



మునగకాయల టమాటో కాజు కర్రీ ఎప్పుడైనా తిన్నారా? మునగకాయ దాని ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి. టమాటో కూరకు పులుపు, రుచిని ఇస్తుంది. జీడిపప్పు కమ్మని రుచిని, చిక్కదన్నాన్ని అందిస్తుంది. మునగకాయ ఎందులో వేసిన అద్భుతమే. అలాంటిదాన్ని కాజు, టమాటోతో కలిపి చేస్తే ఇంకేమైనా ఉంటుందా నోట్లో బ్లాస్టే. అన్నం, చపాతీ, రోటీ, నాన్ తో ఇది కలిపి తింటే చాలా బాగుంటుంది. మాటల్లో వర్ణించలేని రుచితో కూడిన మునగకాయ టమాటో కాజు కర్రీని మీ ఇంట్లో ఎలా సులభంగా తయారుచేసుకోవాలి,దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏవో ఇక్కడ చూడండి.

మునగకాయ టమాటో కాజు కర్రీ తయారీకి కావలసిన పదార్థాలు –మునగకాయ –టమాటో –ఆవాలు –జీలకర్ర –అల్లంవెల్లుల్లి పేస్ట్ –జీడిపప్పు –పచ్చిమిర్చి –ఎండుమిర్చి –ఉల్లిపాయ –పసుపు –ఉప్పు –కరివేపాకు –గరం మసాలా –ధనియాల పొడి –కొత్తిమీర –ఆయిల్ –కారం –జీడిపప్పు పేస్ట్ –పెరుగు

మునగకాయ టమాటో కాజు కర్రీ తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి అందులో కొద్దిగా ఆయిల్ వేడి చెయ్యాలి. –ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో కొద్దిగా ఆవాలు వేసి చిటపటలాడిన తర్వాత ఇందులో ఎండు మిర్చిమిర్చి ముక్కలు, కొంచెం జీలకర్ర, కొన్ని జీడిపప్పు పలుకులు వేసి అవి లైట్ గా వేగాక అందులో కరివేపాకు, ఉల్లిపాయ తరుగు, పసుపు వేసి వేగనివ్వాలి. –ఉల్లిపాయలు కొద్దిగా వేగిన తర్వాత అందులో అల్లంవెల్లుల్లి పేస్ట్, కొంచెం ఎక్కువగానే టమాటో ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగనివ్వాలి. –తర్వాత అందులో మునగకాయ ముక్కలు, కొద్దిగా పెరుగు, కొద్దిగా జీడిపప్పు పేస్ట్, కొంచెం నీళ్లు పోసి మొత్తం బాగా కలిసేలా కలిపి మూతపెట్టి 10 నిమిషాలు వండుకోవాలి.

–ఉడికి గుజ్జులా ఏర్పడిన తర్వాత అందులో కొద్దిగా ధనియాల పొడి, సరిపడా కారం, కొద్దిగా గరం మసాలా,కొన్ని నీళ్లు పోసి కలిపి 4–5 నిమిషాలు ఉడికించాలి. –ఉడికిందో లేదో చెక్ చేసుకొని ఉప్పు, కారం అడ్జెస్ట్ చేసుకొని చివరగా కొత్తిమీర తరుగు చల్లుకొని స్టవ్ మీద నుంచి బాండీ దించేయండి. అంతే మునగకాయ టమాటో కాజు కర్రీ రెడీ.

## నాన్ వెజ్ కి పోటీగా వెజ్ లివర్ ఫ్రై




నాన్ వెజ్ ప్రియులకు ఇష్టమైన ఐటమ్ చికెన్,మటన్ లివర్ ఫ్రై . లివర్ ఫ్రైతో చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతూ నాన్ వెజ్ ప్రియులు లొట్టలేసుకుంటూ తింటారు. అయితే నాన్ వెజ్ తినని వెజిటేరియన్స్ కోసం అలాంటి హెల్త్ బెనిఫిట్స్ ను వెజ్ లివర్ ఫ్రై అందిస్తుంది. పప్పు చారు,సాంబారు, మజ్జిగ చారు వంటి వాటితో నంచుకోడానికే కాకుండా అన్నంతో కలుపుకొని తినడానికి కూడా వెజ్ లివర్ ఫ్రై బాగుంటుంది. ఐరన్ ఎక్కువగా ఉండి, రక్తం పట్టడానికి ఉపయోగపడే వెజ్ లివర్ ఫ్రై ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

వెజ్ లివర్ ఫ్రైతయారీకి కావలసిన పదార్థాలు–టమాటో –పచ్చిమిర్చి –ఉప్పు –కారం –గరం మసాలా –ధనియాల పొడి –తోటకూర –ఉల్లిపాయ –వంట సోడా –శెనగ పిండి –ఆయిల్ –జీలకర్ర పొడి –కొత్తిమీర –కరివేపాకు –అల్లంవెల్లుల్లి పేస్ట్ –నిమ్మరసం –మంచినీళ్లు.వెజ్ లివర్ ఫ్రై తయారీ విధానం –ముందుగా 1 కట్ట తోటకూరును శుభ్రంగా కడిగి కాడాలతో సహా ఓ గిన్నెలో వేసి,ఇందులో నే 2 పచ్చి మిర్చి, అరకప్పు నీళ్లు పోసి స్టవ్ మీద ఉడికించుకోవాలి. –5–6 నిమిషాలు తక్కువమంట మీద ఉడికించుకున్నాక దాన్ని స్టవ్ మీద నుంచి దించి పూర్తిగా చల్లారాక దీన్ని మిక్సీ గిన్నెలో వేసి చాలా మెత్తగా గ్రైండ్ చేసి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. –ఇప్పుడు ఆ తోటకూర మిశ్రమంలోనే ఉప్పు, వంట సోడి, కొద్దిగా గరం మసాలా, అరకప్పు శెనగపిండి వేసి మొత్తం కలిసేలా బాగా కలపాలి. తర్వాత ఓ ప్లేట్ లో ఆయిల్ రాసి తోటకూర పిండి మిశ్రమాన్ని సమానంగా స్ప్రెడ్ చేసుకోవాలి. –ఇప్పుడు స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో 2 కప్పుల నీళ్లు పోసి స్టాండ్ పెట్టి దానిమీద తోటకూర పిండి ఉన్న ప్లేట్ ని పెట్టి మూత పెట్టేసి 10–15 నిమిషాలు మీడియం ఫ్లేమ్ మీద ఉడికించుకోవాలి –ఉడికిన తర్వాత ఆ ప్లేట్ ను బయటకు తీసి పూర్తిగా చల్లారనిచ్చి చాకుతో నచ్చిన షేపులో ఉడికిన తోటకూర పిండి మిశ్రమాన్ని ముక్కలుగా కట్ చేసుకోవాలి. –తర్వాత స్టవ్ మీద కడాయి పెట్టి 2 స్పూన్ల ఆయిల్ వేడి చేసి అందులో ఈ ముక్కలను వేసి వీటిలో పచ్చిదనం పోయే దాకా 4–5 నిమిషాలు నెమ్మదిగా కలుపుతూ వేయించి పక్కనపెట్టుకోవాలి.

# సినిమా న్యూస్



## విష్ణుప్రియపై మళ్లీ ట్రోల్స్.. అలా చెప్పడం ఎంతవరకు కరెక్ట్?

సోషల్ మీడియా జెనరేషన్ లో సెలబ్రిటీలు చేసే ప్రతి ఒక్క కామెంట్ వెంటనే వైరల్ అయిపోతుంది. ముఖ్యంగా వారి పర్సనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు చర్చకు వస్తే.. మద్దతు, విమర్శలు ఒకేసారి వినిపిస్తాయి. తాజాగా యాంకర్, నటి విష్ణుప్రియ చేసిన ఒక్క కామెంట్ ఇప్పుడు పెద్ద చర్చకే దారి తీసింది. అభిమానులతో నిర్వహించిన ఇన్ స్టాగ్రామ్ లైవ్ లో ఆమె చెప్పిన ఆన్సర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు విష్ణుప్రియ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదేమో. యాంకర్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆమె.. టీవీ షోలతో మంచి గుర్తింపు సంపాదించింది. అనంతరం బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొని మరింత పాపులారిటీ దక్కించుకుంది. ప్రస్తుతం టీవీ షోస్ కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం కేటాయిస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటోంది. ఇటీవల విష్ణుప్రియ ఇన్ స్టాగ్రామ్ లో సబ్ స్క్రిప్షన్ ఫీచర్ ప్రారంభించింది. సబ్ స్క్రైబర్ల కోసం స్పెషల్ కంటెంట్ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇదే వ్యవహారం గతంలో వివాదానికి కూడా కారణమైంది. కొందరు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆమె సోషల్ మీడియా కంటెంట్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతను తప్పుదోవ పట్టించేలా కంటెంట్ ఉందంటూ ఆరోపించారు. అయితే ఆ వివాదం ఆమెకు ప్లస్ అయిందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. తాజాగా సబ్ స్క్రైబర్లతో నిర్వహించిన ఇన్ స్టాగ్రామ్ లైవ్ సెషన్ లో అభిమానులు అడిగిన ప్రశ్నలకు విష్ణుప్రియ ఎలాంటి మొహమాటం లేకుండా సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో ఓ ఫాలోవర్ "మీ బాడీ కౌంట్ ఎంత?" అని ప్రశ్నించగా.. "నా బాడీ కౌంట్ ఐదు. నిజాయితీగా మాట్లాడుకుంటున్నాం కాబట్టి చెబుతున్నాను" అని ఆమె స్పందించినట్లు వీడియోలు వైరల్ అవుతున్నాయి. అయితే బాడీ కౌంట్ అనే వర్డ్ కు సెపరేట్ మీనింగ్స్ ఉండటంతో ఆమె కామెంట్స్ పై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఇప్పుడు విష్ణుప్రియ కామెంట్స్ ను కొందరు ఆమె పర్సనల్ ఫ్రీడమ్ గా చెబుతున్నారు. అడిగిన క్వశ్చన్ కు నిజాయితీగా ఆన్సర్ చెప్పడంలో తప్పేమీ లేదని అంటున్నారు. మరోవైపు సెలెబ్రిటీలు మాట్లాడే ప్రతి మాట సొసైటీపై ఎఫెక్ట్ చూపుతుందని, ముఖ్యంగా యువతకు వెళ్లే మెసేజ్ విషయంలో జాగ్రత్త అవసరమని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.



## స్టార్ డమ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సమంత



స్టార్ హీరోయిన్ సమంత చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. కమర్శియల్ చిత్రాలతో పాటు వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుని నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కిచకుంది. అయితే ఆమె జీవితంలో ప్రేక్షకులకు తెలిసిన ఒడిదుడులకు కొన్ని మాత్రమే. నాగచైతన్యతో వివాహ బంధం వీగిపోవడం.. మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడటం మినహా ఇంకేవి పెద్దగా తెలియవు. ఈ నేపథ్యంలో సామ్ వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదొడుకులపై మనసు విప్పి మాట్లాడారు. మైయోసిటిస్ వ్యాధి బారిన పడటానికి ముందు స్టార్‌డమ్ వెనుక పరిగెత్తిన విధానాన్ని.. ఆ సమయంలో తనలో పెరిగిన అహాన్ని అమ్మడు నిజాయితీగా అంగీకరించారు. చిన్న పట్టణం నుండి వచ్చి ఊహించని స్థాయిలో స్టార్‌డమ్ అందుకోవడం వల్ల తన ఆలోచనలు ఏ విధంగా మారాయి అన్న దానిపై తొలిసారి పెదవి విప్పింది. సినిమా పరిశ్రమలోకి వచ్చిన తొలి నాళ్లలో లభించిన విపరీతమైన ప్రజాదరణ తనను ఒక రకమైన భ్రమలో నెట్టేసిందని తెలిపింది. ప్రేక్షకులు తన పేరును బిగ్ స్క్రీన్‌పై చూసి కేకలు వేయడం, తన సినిమాల కోసం ఎదురుచూడటం చూసి, తాను స్టార్‌డమ్ అనే ఆటకు దాసురాలినయ్యానని అంది. నిరంతరం రేసులో ముందుండాలనే తపనతో ఒకరిని మించి మరొకరు విజయం సాధించాలనే పోటీ వాతావరణం అనేది ఒక భ్రమ మాత్రమేనని.. ఆ రేసుకు ఎప్పటికీ ముగింపు రేఖ ఉండదని ఆలస్యంగా గ్రహించానంది. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు ఒకే సంవత్సరంలో వరుసగా ఐదు చిత్రాల్లో నటించానని.. అవన్నీ భారీ విజయాలు సాధించడంతో పరిశ్రమలో తనను గోల్డెన్ లెగ్ అని పిలిచారని సమంత గుర్తు చేసుకున్నారు. ఆసమయంలోప్రజల అంచనాలకు తగ్గట్టుగా నిలబడాలనే ఒత్తిడితో, కథల ఎంపికలో క్రియేటివ్ గ్రోత్ కంటే బాక్సాఫీస్ విజయాలకే ప్రాధాన్యత ఇచ్చానన్నారు. ఆ క్రమంలో గర్వించలేని కొన్ని చిత్రాలు కూడా చేయాల్సి వచ్చిందంది. బ్లాక్‌బస్టర్ హిట్ అనే గర్వంతో ఆ రోజుల్లో సరిపెట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. అయితే 2022లో మైయోసిటిస్ నిర్ధారణ కావడం సమంత జీవితంలోనే అతిపెద్ద మలుపుగా మారింది. ఆ సమయంలో సామ్ కెరీర్‌లో అత్యంత బిజీగా ఉంటూ మరిన్ని సినిమాలు చేయాలనే కసితో ఉంది. నటీనటులుగా ఉన్నప్పుడు విజయం కళ్లు గప్పి.. తమ ప్రయాణానికి అసలు ముగింపే ఉండదనేంత అహంకారం తలకెక్కుతుందనికానీ అనారోగ్యం వల్ల వచ్చిన విరామం .. కెరీర్ శాశ్వతం కాదనే నిజాన్ని ..ముగింపును స్పష్టంగా చూసేలా చేసిందంది.ఈ విరామం సమంతను పూర్తిగా మార్చేసిందంది. కోలుకున్న తర్వాత పరిశ్రమలోకి తిరిగి వచ్చేటప్పుడు తన పాత అలవాట్లను, పని చేసే శైలిని పూర్తిగా మార్చుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నానంది.

## సాయి పల్లవి ఓకే.. మరి ఆలియా సంగతేంటి?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి 2898 ఏడీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. మైథాలజీ బ్యాక్ డ్రాప్ ను సైన్స్ ఫిక్షన్ తో మిక్స్ చేసి రూపొందించిన ఆ విజువల్ వండర్ కు నేషనల్ వైడ్ గా ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ లభించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ గా రూపొందుతున్న కల్కి-2పై కూడా అదే రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అయితే మూవీ స్టోరీ, పాత్రల కంటే ఎక్కువగా కొత్తగా ఎవరు ఆ ప్రాజెక్టులో భాగమవుతున్నారనే విషయమే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ పేరు తాజాగా తెరపైకి రావడం ఆసక్తిని పెంచుతోంది. ఆలియా భట్ కల్కి-2లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే నెట్టింట వైరల్ అయిన వార్తల్లా ఆమె ఫస్ట్ పార్ట్ లో మరో బీటౌన్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె పోషించిన సుమతి పాత్ర చేయడం లేదని తెలుస్తోంది. మూవీలో కీలక మలుపు తీసుకొచ్చే ఓ పవర్ ఫుల్ స్పెషల్ రోల్ కోసం ఆమెను సెలెక్ట్ చేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆలియా ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంత భాగం షూటింగ్ ను కూడా పూర్తి చేసిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే దీనిపై మూవీ యూనిట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. దీంతో ఆ ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మరోవైపు, దీపికా పదుకొణె ప్లేస్ లో స్టార్ హీరోయిన్ సాయి పల్లవి నటించబోతున్నారనే వార్తలు రీసెంట్ గా వినిపించాయి. అయితే ఆ ప్రచారానికి దర్శకుడు నాగ్ అశ్విన్ రీసెంట్ గా చెక్ పెట్టారు.సాయి పల్లవి ఎంట్రీపై వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. దీంతో ఇప్పుడు ఆలియా భట్ విషయంలో అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అదే సమయంలో బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ఆర్ఆర్ఆర్ తో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా భట్, నిజంగానే కల్కి 2లో భాగమైతే సినిమాపై అంచనాలు మరింత పెరగడం ఖాయమని సినీ ప్రియులు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి భారీ క్యాస్టింగ్ తో రూపొందుతున్న ఆ సీక్వెల్ కు మరో స్టార్ యాడ్ అయితే పాన్ ఇండియా స్థాయిలో మరింత క్రేజ్ దక్కే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం వినిపిస్తున్న వార్తలన్నీ కూడా రూమర్స్ కే పరిమితం. మరి ఆలియా భట్ నిజంగానే కల్కి-2లో కనిపిస్తారా? లేక రూమరా? ఒకవేళ నిజమైతే ఆమె రోల్ ఏంటి? అన్న ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే ప్రొడక్షన్ హౌస్ వైజయంతీ మూవీస్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

## ధనుష్ ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్!



కోలీవుడ్‌లో మరో స్టార్ వారసుడి ఎంట్రీకి రంగం సిద్ధమవుతోంది. యాక్టర్, డైరెక్టర్ ధనుష్ తన పెద్ద కొడుకు యాత్ర ను హీరోగా పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాకి ధనుష్ స్వయంగా దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. ఒక తండ్రిగా కొడుకును వెండితెరకు పరిచయం చేయడం ఎంత ప్రత్యేకమో, డైరెక్టర్ గా ఒక డెబ్యూ హీరో తొలి అడుగును తీర్చిదిద్దడం అంతకంటే పెద్ద బాధ్యతగా మారింది. ఇప్పటికే ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కిన రాయన్ సినిమాకు యాత్ర వర్క్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు యాత్ర హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. యాత్ర తొలి సినిమాను మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించాలనే ఆలోచనలో ధనుష్ ఉన్నట్లు తెలుస్తోంది. యూత్ తో పాటూ, ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకునేలా కథ, పాత్రలను రూపొందిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ధనుష్ కెరీర్‌ను పరిశీలిస్తే, నటుడిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, డైరెక్టర్ గానూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. విభిన్న కథలతో, ప్రయోగాత్మక సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ధనుష్ ఇప్పుడు కొడుకు కెరీర్‌కు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. అందుకే యాత్ర తొలి సినిమాపై స్పెషల్ కేర్ తీసుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ వేల్‌రాజ్ కెమెరా బాధ్యతలు చేపట్టనున్నారని, జీవీ ప్రకాశ్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. టెక్నికల్ గా కూడా ఈ సినిమాను ఉన్నత స్థాయిలో రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో చెన్నైలో ప్రోమో షూట్‌తో పాటు గ్రాండ్ పూజా కార్యక్రమం నిర్వహించే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ధనుష్ అభిమానులకు ఇది డబుల్ ట్రీట్ అనే చెప్పుకోవాలి.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma